



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక


వార్త

మంగళవారం 14 జూలై 2026 పేజీలు : 04


# స.హ. చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**- రాష్ట్ర సమాచార కమిషనర్ జి.ఆదెన్న**

**- హిందూపురం, పుట్టపర్తి, ధర్మవరంలో ఆకస్మిక తనిఖీలు - నిబంధనలు ఉల్లంఘించిన పిఐఓలకు షోకాజ్ నోటీసులు జారీ**

వివిధ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం అమలు పట్ల ఆరాతీస్తున్న రాష్ట్ర సమాచార కమిషనర్ ఆదెన్న

**శ్రీ సత్యసాయి జిల్లా, జూలై 13, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు సమాచార హక్కు చట్టం ఒక కీలక సాధనమని, దీని అమలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా చట్టపరమైన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ జి. ఆదెన్న హెచ్చరించారు. సోమవారం ఆయన శ్రీ సత్యసాయి జిల్లాలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో క్షేత్రస్థాయిలో విస్తృతంగా ఆకస్మిక పర్యటనలు నిర్వహించి, ఆర్టీఐ దరఖాస్తుల స్వీకరణ, సకాలంలో వాటి పరిష్కారం, పెండింగ్ వివరాలను తనిఖీ చేశారు. తన పర్యటనలో భాగంగా కమిషనర్ తొలుత హిందూపురం నగరంలోని మున్సిపల్ కార్యాలయం, ఎంజీఎం ఉన్నత పాఠశాల, ఉప రిజిస్ట్రార్ కార్యాలయాలను సందర్శించారు. అనంతరం పుట్టపర్తిలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం, ఐసిడిఎస్ కార్యాలయం, డ్వామా కార్యాలయం, ట్రెజరీ కార్యాలయాలతో పాటు పెడబల్లి, ధర్మవరం తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్టీఐ చట్టంలోని సెక్షన్లు 18(3), 18(4), 19(8)(ఎ) కింద ఈ తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. సమాచార హక్కు చట్టం2005 లోని సెక్షన్ 4(1)(్) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం పాటించాల్సిన శాసనబద్ధమైన బాధ్యతలను నిర్వర్తించడంలో ప్రాథమికంగా వైఫల్యం చెందారన్నారు. కార్యాలయాల్లో ప్రజలకు స్పష్టతనిచ్చే ఖిసిటిజన్ చార్టర్ఖి (పౌర చార్టర్)బోర్డులను ప్రదర్శించడం లేదని, దరఖాస్తుదారులకు అవసరమైన ప్రజా సమాచార అధికారి (పి ఐ ఓ), మొదటి అప్పిలేట్ అధికారి (ఎఫ్ ఏ ఏ) ల పేర్లు, వారి సంప్రదింపు వివరాలతో కూడిన డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయకపోవడం పట్ల పలువురు పిఐఓలకు ఆర్టీఐ చట్టంపై కనీస అవగాహన లోపించినట్లు కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శాసనబద్ధమైన బాధ్యతల నిర్వహణలో విఫలమైనందుకు గాను సమాచార హక్కు చట్టం సెక్షన్ 19(8)(ఎ) కింద కమిషనర్ ఆయా కార్యాలయాల ప్రజా సమాచార అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ షోకాజ్ నోటీసులు అందిన 15 రోజులలోపు సంబంధిత అధికారులు కమిషన్‌కు సంతృప్తికరమైన వివరణ సమర్పించాలని రాష్ట్ర సమాచార కమిషనర్ స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా వివరణ ఇవ్వడంలో విఫలమైతే, తదుపరి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషన్ ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేస్తూ ప్రజలకు సత్వర, పారదర్శక సేవలు అందించాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్లు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జలధార-జలహారతి 100 శాతం విజయవంతం పట్ల అభినందించిన ముఖ్యమంత్రి

**జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్..**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి(కలెక్టరేట్) జూలై 13, ప్రభాతవార్త**

జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖిజలధార-జలహారతిఖి 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాల ప్రకారం 100 శాతం విజయవంతంగా పూర్తవడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించినట్లు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమ అమలు తీరుపై ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సాధించిన 100 శాతం ఫలితాలపై సీఎం తీవ్ర హర్షం వ్యక్తం చేశారన్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు క్షేత్రస్థాయిలో శ్రమించిన అన్ని శాఖల అధికారులను, సిబ్బందిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ నీటి సంరక్షణ కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని జల వనరులను కాపాడుకోవడం, వాటిని పునరుద్ధరించడం, కురిసిన ప్రతి వర్షపు బొట్టునూ వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చూసుకోవడం. జిల్లాలో భూగర్భ జల మట్టాలను గణనీయంగా పెంచి, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడం. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా శాశ్వత భద్రత కల్పించడం. ఈ వంద రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా క్షేత్రస్థాయిలో చెరువులకు నీరు చేరే ప్రధాన కాలువలను (ఫీడర్ ఛానెళ్లను) బాగు చేయడం, వాగులు, డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అలాగే నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న వ్యర్థాలను, ఆటంకాలను తొలగించి నీటి సరఫరాను సుగమం చేశామన్నారు. ఈ పనుల వల్ల రానున్న వర్షాకాలంలో కురిసే వర్షాలతో జిల్లాలోని చెరువులన్నీ జలకళలాడుతాయని, భూగర్భ జలమట్టాలు పెరిగి జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిగా నెరవేరుతాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సుదీర్ఘ కార్యక్రమం విజయవంతం కావడానికి ఇరిగేషన్ శాఖ, డ్వామా, గ్రౌండ్ వాటర్ శాఖ, గ్రామ పంచాయతీల అధికారులు, సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సమన్వయంతో, అంకితభావంతో కృషి చేశారని కలెక్టర్ కొనియాడారు. భవిష్యత్తులోనూ ఇదే సమన్వయంతో జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

# సారూ... మా పొట్ట కొట్టొద్దు...!

## ఆసుపత్రి వద్ద ఆక్రమణలు తొలగింపు

**- బాధితుల అడ్డగింపుతో ఉద్రిక్తత**

**- నిబంధనల మేరకే చర్యలు తీసుకున్నాము: అధికారులు**



ఆక్రమణలను తొలగించే సమయంలో వాగ్వాదం



రోడ్డుపై అన్నము, పప్పు పారబోసిన దృశ్యం



**అనంతపురం క్రైమ్ జూలై 13 ప్రభాతవార్త**

***రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి మాది. సారూ మా పొట్ట కొట్టకండి.. మేము గత కొన్నేళ్లుగా తాత్కాలిక అవాసాలు ఏర్పాటు చేసుకొని టీ కొట్టులు, టిఫిన్ సెంటర్లు పెట్టుకొని బతుకుతున్నాం.. మాకు ఇదే జీవనదారం.. రోజంతా కష్టపడి వచ్చిన సంపాదనతోనే పూట గడుస్తుంది.. దయచేసి మా టీ కొట్టులు టిఫిన్ సెంటర్లు తొలగించకండి అంటూ బాధితులు మునిసిపల్ అధికారులు పోలీసులకు విన్నవించుకున్నారు. అయినా ప్రజల సౌకర్యార్థం మేరకు తప్పని పరిస్థితి అంటూ పోలీసుల సాయంతో మునిసిపల్ అధికారులు రోడ్డు ఆక్రమణలపై కన్నెర్ర చేశారు. ఇదంతా నగర నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ జిల్లా సర్వజన ఆసుపత్రి ఎదుట సోమవారం చోటుచేసుకుంది.***

వివరాల మేరకు సుమారు రెండు దశాబ్దాలుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట రోడ్డు ఇరువైపులా సుమారు 50 కుటుంబాలు టీ కొట్టులు, టిఫిన్ సెంటర్లు, కూల్ డ్రింక్ షాపులు, ఇతర వ్యాపారాలు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. అయితే సోమవారం ఉన్నపలంగా మునిసిపల్ అధికారులు రోడ్డుకిరువైపులా వున్న ఆక్రమణలను జెసిబి సాయంతో వాటిని తొలగించేందుకు ఉపక్రమించారు. అయితే స్థానిక టూ టౌన్ పోలీసుల బందోబస్తు మధ్య వాటిని తొలగించారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. మున్సిపల్ అధికారులకు పోలీసులకు మరోవైపు బాదితులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మాకు పొట్టలు కొట్టకండి. మాకు ఎలాంటి ముందస్తు సమాచారము ఇవ్వకుండా ఉన్నపలంగా ఇలా తొలగించడం అన్యాయాన్ని కన్నీరు మున్నీరయ్యారు. మేము ఎన్నో ఎళ్లుగా ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేసుకునే జీవనం సాగిస్తున్నామంటూ ప్రాథేయపడ్డారు. అయితే అధికారులు పోలీసులు ససేమిరా అంగీకరించకపోవడం, జెసిబి తో ఆక్రమణలను తొలగించడం ప్రారంభించారు. ఎంత చెప్పినా వినకపోయేసరికి బాధితులు అధికారులు, పోలీసులపై తిరగబడ్డారు. ఆక్రమణలు తొలగించకూడదంటూ భీష్మించారు. ఇరువర్గాల మధ్య కాశిప్ప భాగవతాలు చోటు చేసుకోగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. చివరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను పోలీసు బందోబస్తు మధ్య తొలగించారు.

### ప్రజల ఫిర్యాదు మేరకే చర్యలు తీసుకున్నాం..

### మునిసిపల్ కమిషనర్ జస్వంత్ రావు



ప్రజల నుంచి పలుమార్లు ఫిర్యాదులు అందడంతో ఈ చర్య చేపట్టాము. ఆసుపత్రి ముందు ఉన్న ఆక్రమణల కారణంగా ఆసుపత్రికి వచ్చే మహిళలు, రోగులు మరియు వారి సహాయకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, అలాగే ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ప్రజలు అనేకసార్లు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని, ప్రజల భద్రత, సౌకర్యం, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఉండేలా ఈరోజు ఆక్రమణలను తొలగించడం జరిగిందన్నారు. రహదారిపై ఉన్న ఆక్రమణలను మాత్రమే తొలగించాము. చుట్టుపక్కల ఉన్న శాశ్వత కట్టడాలకు లేదా ఇతర ఆస్తులకు ఎలాంటి నష్టం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాము. పోలీసు శాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాము. ఈ ప్రక్రియలో ఎవరికీ ఎలాంటి ఆస్తి నష్టం లేదా ఇతర నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని తెలియజేస్తున్నాము. ప్రజల భద్రత, సౌకర్యం, ట్రాఫిక్ సౌలభ్యం మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పరిసరాల్లో ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.

# అడుగడుగున ఓ గండం..ఆ దారికో దండం..!

- ❖ చోదుకులకు ప్రాణాపాయంగా మారిన యాడికి-బుగ్గ రోడ్డు
- ❖ కంకరదారిపై కష్టాల ప్రయాణం..ప్రజలకు తప్పని కలవరం
- ❖ ప్రారంభానికి పది నెలలు..ప్రయోజనం కనని ప్రజలు
- ❖ మధ్యలోనే ఆగిపోయిన రూ.4 కోట్ల రహదారి నిర్మాణం



పూర్తికాని రోడ్డు మరమ్మతు..వాహనాలకు తప్పని మరమ్మతు



వెంకటాంపల్లి వద్ద గోతులమయమైన రోడ్డులో బస్సుల దుస్థితి

**తాడిపత్రి, జూలై 13, ప్రభాతవార్త**

60వ జాతీయ రహదారిలో భాగమైన యాడికి-బుగ్గ రహదారి దుస్థితిని చూసిన, చూస్తున్న ప్రతి ఒక్కరూ అమ్మో ఆ రోడ్డా..అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారంటే ఆ రహదారి పరిస్థితిని ఇట్టే అర్థం చేసుకోవచ్చు. యాడికి-బుగ్గ రోడ్డు మీదుగా నిత్యం అదానీ, సాగర్, అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారాలకు, సుగుణ స్పాంజ్ అండ్ పవర్ కంపెనీలకు విధులకు వెళ్లే కార్మికులు, ఉద్యోగులతో పాటు సాధారణ ప్రయాణీకులు కూడా రాకపోకలు సాగిస్తుంటారు. ఈ కర్మాగారాలకు వెళ్లే సిబ్బంది విధుల్లో భాగంగా రాత్రి వేళ, తెల్లవారు జామున అనే తేడా లేకుండా ద్విచక్ర వాహనాల్లోనూ, ఆటోల్లోనూ వెళుతుంటారు. ఈ రహదారిపై అడుగడుగున ఓ గండంగా మారిన గోతులు వాహనచోతకులను బేంబేలెత్తిస్తున్నాయి. ఏ మాత్రం అప్రమత్తంగా లేకపోయినా పుత్తూరు కట్టే శరణ్యమనే పరిస్థితి దాపురించింది. నిత్యం ఈ కంకర తేలిన, గోతుల మయమైన రహదారిపై సాగిస్తున్న కష్టాల ప్రయాణాన్ని తలచుకొని దినదిన గండం నూరేళ్లాయుష్షులా మారిందని వాహన చోదకులు కలవరానికి గురవుతున్నారు.

**ఇదేంటని అడగలేం..అవస్థలు పడలేం..!**

గత కొన్నేళ్లుగా ఈ రహదారి సమస్య స్థానికులను వేదిస్తున్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. దీనికి తోడు గోతుల మయం అయినచోట తారను తొలగించి కంకర వేసి వదిలేయడంతో భారీ వాహనాలు వెళ్లినప్పుడు వెనుక వెళ్లే ద్విచక్రవాహన చోదకుల కళ్లు మట్టికొట్టుకుపోతున్నాయి. ఆర్అండ్‌బీ అధికారులు తమకు అందుబాటులో లేకపోవడంతో తమ ఈ దుస్థితిపై ఇదేంటని అడగలేకున్నాం..ఈ అవస్థలు పడలేకున్నామని ఈ రహదారి గుండా వెళ్లే ప్రయాణీకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిమిషానికో వాహనం తిరిగే ఈ రహదారి పూర్తిగా దెబ్బతినడంతో ప్రయాణీకుల సహనాన్ని పరీక్షిస్తోంది. ప్రధానంగా రాత్రివేళల్లో దగ్గరికి వచ్చే వరకు గోతులు కనిపించకపోవడంతో ప్రయాణీకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షాకాలంలోనైతే ప్రయాణీకుల కష్టాలు వర్ణనాతీతం. గత ప్రభుత్వం ఈ రహదారి నిర్వహణను గాలికి వదిలేయడం, కూటమి ప్రభుత్వం ఈ రహదారి మరమ్మతులకు కొంత మేరకు నిధులు కేటాయించినప్పటికీ పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో నిత్యం రాకపోకలు సాగించే జనానికి అవస్థలు తప్పడం లేదు. యాడికి-బుగ్గ రహదారిపై ద్విచక్రవాహనంలో కిలో మీటరు దూరం కూడా సవ్యంగా వెళ్లలేని దుస్థితి నెలకొంది. ఇక ఆటోలు, లారీలు, బస్సులైతే కుదుపులు లేకుండా ప్రయాణించే పరిస్థితి కనిపించడం లేదు.

**మధ్యలోనే ఆగిపోయిన రూ.4 కోట్ల రహదారి నిర్మాణం**

మైపాడు-ముంబాయి రోడ్డు పనుల పేరుతో ఈ రహదారి నిర్మాణానికి రూ. 4 కోట్ల నాబార్డు నిధులను ప్రభుత్వం కేటాయించింది. దీనికి సంబంధించి గతేడాది మే 12న నిట్టూరు వద్ద నిర్మాణ పనులకు సంబంధించి శంకుస్థాపన కూడా చేశారు. కొన్ని చోట్ల రోడ్డును తవ్వి దానిపై ఓ లేయర్ కంకర, డస్ట్‌వేసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఆ తర్వాత ఏమైందో గాని నిర్మాణ పనులను అర్థాంతరంగా ఆపేయడంతో కంకర, డస్ట్‌తో ఒక సమస్య, గోతులతో మరో సమస్య, వర్షం వస్తే గోతులు కనిపించక, జారే కంకర ఇంకో సమస్యను ఎదుర్కోవాల్సి వస్తోంది. అభివృద్ధికి ఆదర్శమని చెప్పుకునే ఈ కూటమి ప్రభుత్వంలో కూడా వేలాది మంది ప్రయాణించే ఈ జాతీయ రహదారి పరిస్థితి ఇలా దిగజారిందంటే ఇక జనం ఎవరికి చెప్పుకోవాలనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ రహదారి ఇంత ఇబ్బందులకు గురిచేస్తున్నా సంబంధిత అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరం. కాంట్రాక్టు దక్కించుకున్న గుత్తేదారునిపై ఒత్తిడి తెచ్చి రహదారి నిర్మాణం వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

**అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తాం**

**-లక్ష్మిదేవి, ఏఈఈ, ఆర్అండ్‌బీ.**

ఇటీవలే ఈ రహదారి పరిస్థితిని ఉన్నతాధికారులకు చూపించాం. అతి త్వరలో అంటే రెండు మూడు రోజుల్లో చెట్ల తొలగింపుతో పాటు ప్యాచ్ వర్కుల పనులు కూడా ప్రారంభిస్తాం.






# సొమ్మొకరిది..సోకొకరిది..!

- గవిమఠం స్థలంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పంచాయతీ పెత్తనం
- ప్రతి సోమవారం మఠం ఆవరణంలో కొనసాగుతున్న గొర్రెల, మేకల సంత
- సంత నిర్వహణతో అపరిశుభ్రంగా మారుతున్న మఠం ఆవరణం, పరిసరాలు
- వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించే అవకాశం ఉన్నా స్పందన కరువు
- సోమవారాల్లో గవి సిద్దేశ్వరస్వామి ఆలయానికి తగ్గుతున్న భక్తుల సంఖ్య



ఉరవకొండ గవిమఠం ఆవరణంలో సోమవారం జరిగిన గొర్రెల మార్కెట్ దృశ్యాలు

**ఉరవకొండ, జూలై 13 ప్రభాతవార్త**

సొమ్మొకరిది..సోకొకరిది అన్నట్లు తయారైంది ఉరవకొండలో మేజర్ గ్రామ పంచాయతీ తీరు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠం ఆవరణంలో గొర్రెలు, మేకల సంత కొనసాగుతోంది. సంతలో రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాల నుండి వివిధ వాహనాల్లో వ్యాపారులు తరలివచ్చి గొర్రెలు, మేకల క్రయ విక్రయాలు జరుపుతుంటారు. గొర్రెల, మేకల క్రయ విక్రయదారుల నుండి మేజర్ పంచాయతీ సుంకం వసూళు చేసుకొంటోంది. సుంకం వసూళ్లకు ప్రతి ఏడాది ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే టెండర్లు నిర్వహించి ఏడాది కాలానికి సంబంధించిన సుంకం మొత్తాన్ని టెండర్‌దారుల నుండి ముందుగానే వసూళు చేసుకొంటోంది. ఇదంతా బాగానే ఉన్నా గొర్రెల, మేకల సంత నిర్వహించుకోవడానికి స్థలం ఇస్తున్న గవిమఠ సంస్థానానికి మాత్రం ఒక్క పైసా ఆదాయం లభించడంలేదు. వివరాల్లోకి వెళితే....

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ ప్రతి సోమవారం నిర్వహించే సంత కారణంగా మఠం ఆవరణం మొత్తం చెత్తాచెదారం, వ్యర్థాలతో నిండిపోయి కంపుకొడుతోంది. గ్రామ సంత తరువాత గ్రామ పంచాయతీ తూతూమంత్రంగా మాత్రమే క్లీనింగ్ పనులు కొనసాగిస్తోందని గవిమఠం ఆవరణంలో వ్యాపారాలు నిర్వహించుకునేవారు, మఠం భక్తులు వాపోతున్నారు. సంత ద్వారా ఆదాయం పొందే గ్రామ పంచాయతీ మరోచోట ఎక్కడైనా పంచాయతీ స్థలంలో సంత నిర్వహించుకొని ప్రతిఫలం పొందాలని ఇలా మఠం ఆవరణంలో సంత నిర్వహించి ఆవరణాన్ని దుర్వాసన, అపరిశుభ్రం చేయడం సరైంది కాదని చెబుతున్నారు. కాగా గతంలో గొర్రెల, మేకల సంతను వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించి తద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీ, వ్యవసాయ మార్కెట్ యార్డు చెరో సగం పంచుకునేలా చేసిన ప్రతిపాదనలకు ఆమోదం కూడా లభించింది. అయితే మేజర్ గ్రామ పంచాయతీ కరోనా విపత్కర సమయంలో మాత్రమే కొన్ని నెలలు గొర్రెలు, మేకల సంత వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించి ఆ తరువాత నుండి షరా మామూలే అన్న చందంగా సంతను మఠం ఆవరణంలోనే నిర్వహిస్తూ ఆదాయం కూడా పంచాయతీనే తీసుకొంటుండటం విమర్శలకు తావిస్తోంది. కాగా వ్యాపారుల నుండి ముక్కుపిండి సుంకం వసూళు చేసే సుంకం వసూళ్ల టెండర్‌ను దక్కించుకున్న కాంట్రాక్టర్ వ్యాపారులకు కనీసం తాగునీరు, నీడ సౌకర్యం కూడా కల్పించడంలేదన్న విమర్శలు అధికంగా ఉన్నాయి. గవిమఠం ఆవరణంలో గొర్రెల, మేకల సంత నిర్వహించడంవల్ల సోమవారాన్ని ఎంతో పవిత్రంగా భావించి మఠంలోని గవిసిద్దేశ్వరస్వామి వారిని దర్శించుకోవడానికి కూడా వెళ్లలేని పరిస్థితులు నెలకొంటున్నాయని భక్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా మేజర్ పంచాయతీ అధికారులు స్పందించి గొర్రెలు, మేకల సంతను వ్యవసాయ మార్కెట్ యార్డులు నిర్వహించడానికి చర్యలు చేపట్టాల్సి ఉంది.



## బెల్ట్ షాపుల వెనుక అక్రమ వసూళ్లా..?

### 49 బెల్ట్ షాపుల నుంచి భారీ వసూళ్లు జరుగుతున్నాయంటూ తహసీల్దార్ ఈశ్వరమ్మ కు వైఎస్సార్‌సీపీ నాయకుల ఫిర్యాదు

### సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



తాసిల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న వైసిపి నాయకులు

శెట్టూరు, జూలై 13 ప్రభాత వార్త

శెట్టూరు మండలంలోని బెల్ట్ షాపుల నిర్వహణ వెనుక భారీ స్థాయిలో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎంఎస్ హనుమంతరాయుడు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు సోమవారం తహసీల్దార్ ఈశ్వరమ్మకు వినతిపత్రం సమర్పించారు. మండలవ్యాప్తంగా సుమారు 49 బెల్ట్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయని, వాటి నుంచి ప్రతి నెలా భారీ మొత్తంలో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ అక్రమాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడంతో పాటు గ్రామాల్లో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా సాగి ప్రజలు, ముఖ్యంగా యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపుల నిర్వహణలో ఎవరి ప్రమేయం ఉన్నా సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను వెలికితీయాలని, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. అలాగే మండలంలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించి, అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముత్యాలప్ప, చెవుల కిష్టప్ప, ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టైలర్ వన్నూరు స్వామి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల లింగప్ప, బాబూరావు, గౌరయ్య, ములకలేడు శ్రీనివాస్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ తిప్పేస్వామి, బీసీ సెల్ మండల అధ్యక్షులు చటాకుల రామాంజినేయులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాకొడికి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్కా చిన్నపరెడ్డి జయంతి

కనేకల్లు జూలై 13 ప్రభాతవార్త



ఘనంగా లక్క చిన్నపరెడ్డి జయంతి వేడుకలు

రాయదుర్గం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే లక్క చిన్నప్ప రెడ్డి జయంతి వేడుకలు సోమవారం కులాలకు మతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ చిక్కనేశ్వర దేవాలయం ముందు గల మాజీ ఎమ్మెల్యే రైతు బంధువు శ్రీ లక్క చిన్నపరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలతో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కర్ణాటక సరిహద్దు అయిన కనేకల్లు ఒక బార్డర్ మండలం అభివృద్ధికి నోచకోని తరుణంలో శ్రీ లక్క చిన్నపరెడ్డి రాయదుర్గం మీదుగా వెళ్లే హెచ్.ఎల్.సి కాలువను ముందు చూపుతో వలన ఆనాడే హెచ్ఎల్సీ కెనాలను బొమ్మనహల్ మీదగా కనేకల్ మీదగా వచ్చేటట్లు చేశారు. ఈ హెచ్ ఎల్ సి కాలవ రావడం వలన కాలువ నీటితో నల్లరేగుడి భూములు సారవంతమై వరి సాగుకు కనేకల్ ప్రసిద్ధిగాంచింది. కనేకళ్ళకు మాజీ ఎమ్మెల్యే లక్క చిన్నపరెడ్డి చేసిన సేవలను గుర్తుగా గ్రామ ప్రజలు ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రతి ఏడు జయంతి వేడుకలు జరుపుకోవాలని ఆనవాయితీగా వచ్చింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్లాస్టర్ ఇంచార్జ్ ఆనందరాజు మాజీ మెంబర్ నాగభూషణం వైసీపీ కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి కృష్ణారెడ్డి నాగిరెడ్డి మారెన్న గ్రామ ప్రజలు నాయకులు అందరూ పాల్గొన్నారు.

## ~~14న కలెక్టరేట్ వద్ద భారీ పికెటింగ్‌కు తరలిరండి~~

### : జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ పురుషోత్తం

కణేకల్, జూలై 13 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయపరమైన ఆర్థిక, సర్వీసు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని నిరసిస్తూ జూలై 14న అనంతపురం జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ ర్యాలీ, పికెటింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ పురుషోత్తం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కణేకల్ మండల ఫ్యాప్టో శాఖ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా కణేకల్ మండలం యర్రగుంట ప్రాథమిక పాఠశాలలో జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ పురుషోత్తం, మండల ఫ్యాప్టో నాయకుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ పికెటింగ్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించడం అవసరమని పేర్కొన్నారు. ప్రధానంగా 12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించడం, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏ బకాయిలను విడుదల చేయడం, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కల్పించడం, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (వోపీఎస్) అమలు చేయడం, సర్వీస్ రూల్స్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయడం వంటి 18 డిమాండ్ల సాధన కోసం ఈ పికెటింగ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. జూలై 14న ఉదయం 9 గంటలకు అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నుంచి ర్యాలీ ప్రారంభమై సప్తగిరి సర్కిల్, సంగమేష్ సర్కిల్ మీదుగా జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుని అక్కడ పికెటింగ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. మండలంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ పురుషోత్తం, మండల నాయకులు పాటిల్ జయరామిరెడ్డి, నాగరాజు, కృష్ణకుమార్, గౌస్ మొహిద్దీన్, వంశీకృష్ణ, జగదీష్, రామాంజనేయులు, కిరణ్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీబీ నిర్ధారణ కోసం ఎక్స్ రే క్యాంపు



టీబీ క్యాంప్ నిర్వహించిన వైద్యాధి

డి.హిరెహాళ్ జూలై 13 ప్రభాతవార్త

టిబి ముక్త భారత్ అభియాన్ 2.0 లో భాగంగ వైద్యాధికారి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో హ్యాండిల్ ఎక్స్ రేస్ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం డి. హిరెహాళ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముందస్తుగ టిబినీ గుర్తించి నిర్ధారించి తగిన చికిత్స అందించే ఎక్రే యూనిట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ వైద్యాధికారి మాట్లాడుతూ 2030 సంవత్సరం నాటికి టీబి రహిత దేశంగా చేయడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. ముఖ్యంగా పొగాకుతో చేసిన ఉత్పత్తులను ఎక్కువగా వాడే వారికి, పరిశ్రమలలో దుమ్ము, దూళికి పనిచేసే వారికి ఈ కార్యక్రమంలో గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించడం ఎంతో ఉపయోగకరంగ ఉంటుందని మండల కేంద్రం ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారని వైద్యాధికారి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఎక్రే విభాగం మండల ప్రజలకు అందుబాటులో ఉంటుందని మంగళవారం కూడ మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సోమవారం 152 మందికి ఎక్రే పరీక్షలు నిర్వహించడం జరిగిందని బుధవారం ఓబులాపురం గ్రామంలో శ్రీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి ల్యాబ్ సూపర్వైజర్ ఎం.కే. సత్యనారాయణ, టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి శ్రీకాంత్ నాయక్, హెల్త్ ఎడ్యుకేటర్ కాశి రాణి, ల్యాబ్ టెక్నీషియన్ ప్రతాప్ రావు, హెల్త్ అసిస్టెంట్లు శివ, రమణ, ఫార్మసిస్ట్ శివయ్య, ఆరోగ్య కార్యకర్త చంద్రకళ, స్టాఫ్నర్సు తులసి, ఏం ఎల్ హెచ్ పీ లు సుకన్య, జోహారీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెయ్యాల ఫ్యామిలీ “లక్ష” సాయం

### - ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేసిన..

### : మాజీ సర్పంచు పెయ్యాల శివారెడ్డి



ఆర్థిక సాయం అందజేస్తున్న దాత శివారెడ్డి

గోరంట్ల, జూలై 13 ప్రభాతవార్త

మండలంలోని పాలసముద్రం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వ్యాపారవేత్త నార్సింపల్లి పెయ్యాల శివారెడ్డి తన వంతు బాధ్యతగా లక్ష రూపాయల విరాళం అందజేసి తనకు ఉన్న దైవభక్తిని, సమాజ సేవను చాటుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం పెయ్యాల రామలింగారెడ్డి ఫ్యామిలీ తరపున పెయ్యాల శివారెడ్డి పాలసముద్రంలో నిర్మాణంలో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పెయ్యాల రామలింగారెడ్డి కుటుంబసభ్యులు ఆలయ నిర్మాణానికి ఇస్తున్న చేయూత మరువలేనిదని ఆ కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వుండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఆఫ్‌లైన్ అటెండెన్స్ పేరుతో పేద విద్యార్థులపై ఫీజుల మోత

### - బెస్ట్ యూనివర్సిటీ తీరుపై మండిపడ్డ..

### : పిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర

గోరంట్ల, జూలై 13 ప్రభాతవార్త



యూనియన్ నాయకుడు చంద్ర

గోరంట్ల మండలంలోని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటం ఆడుతూ, విద్యను వ్యాపారంగా మార్చిందని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర తీవ్రంగా మండిపడ్డారు. కళాశాలలో ఆఫ్‌లైన్ అటెండెన్స్‌ను ఇష్టానుసారంగా నమోదు చేస్తూ, గ్రామీణ పేద విద్యార్థులపై కండోనేషన్ ఫీజు పేరుతో వేలాది రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఫీజులు చెల్లించలేని పేద విద్యార్థులను ప్రాక్టికల్ పరీక్షలకు, సెమిస్టర్ పరీక్షలకు అనుమతించకుండా బ్యాక్ లాగ్‌లు పడేలా వారి విద్యా భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం అత్యంత అమానుషమన్నారు. కండోనేషన్ ఫీజు కట్టకపోతే పరీక్షలు వ్రాయనివ్వం, ఎవరికి చెప్పు కుంటారో చెప్పుకోండి అంటూ విద్యార్థులను బెదిరించడం యాజమాన్య అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ హక్కుల కోసం ప్రశ్నించే విద్యార్థులను ప్రత్యేకంగా టార్గెట్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు. దానిని ఫీజులతో ముడిపెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. ఉన్నత విద్యాశాఖ అధికారులు వెంటనే కళాశాలపై సమగ్ర విచారణ చేపట్టి, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కండోనేషన్ ఫీజు పేరుతో జరుగుతున్న అక్రమ వసూళ్లను వెంటనే నిలిపివేయాలని, ఫీజుల కారణంగా నిలిపివేసిన ప్రాక్టికల్, సెమిస్టర్ పరీక్షలకు విద్యార్థులను వెంటనే అనుమతించాలి. విద్యార్థులను బెదిరిస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల హక్కులు, భవిష్యత్తుకు పూర్తి రక్షణ కల్పించాలన్నారు. లేకుంటే బాధిత విద్యార్థులతో కలిసి ఆందోళనలు, ధర్నాలు నిర్వహించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## మారెమ్మ గుడికి సుబ్బారెడ్డి మైకు

### - గడ్డంతాండ గుడికి...టిడిపి నేత చందమూరి సుబ్బారెడ్డి విరాళం



మైకుసెట్‌కు నగదును అందజేస్తున్న దాత సుబ్బారెడ్డి

గోరంట్ల, జూలై 13 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలోని గడ్డం తాండ పంచాయతీ పరిధిలో గల గడ్డం తాండ మారెమ్మ గుడికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందమూరి సుబ్బారెడ్డి మైకుసెట్‌కు విరాళం ఇచ్చి తన దైవభక్తిని సొంతం పంచాయతీ ప్రజలపై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. గతంలో హామీ ఇచ్చిన మేరకు తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు పి4 సాయంలో భాగంగా సోమవారం గ్రామ పెద్దలు పంచాయతీ అధ్యక్షులు గోవిందనాయక్, ఉపాధ్యక్షులు లక్ష్మీరాంనాయక్, పాండురంగనాయక్, బూత్ కో కన్వీనర్ లక్ష్మీరాంనాయక్‌లకు నూతన మైకుసెట్‌ను సుబ్బారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధకృష్ణ విద్యార్థి మిత్ర పాఠశాలలో కిట్లు పంపిణి

బ్రహసముద్రం జులై 13 ప్రభాతవార్త



విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

బ్రహసముద్రం మండల పరిధిలోని బుడిమేపల్లి గ్రామమునందు సోమవారం కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు సూచనలు మేరకు, బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పాలబండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో బుడిమేపల్లి పాఠశాల ఆవరణంలో విద్యార్థుల తల్లి తండ్రులు ఉపాధ్యాయలతో సమావేశం నిర్వహించి కిట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ 2 ఇంచార్జి జి నాగరాజు, యు తిప్పేస్వామి, జి ఆంజనేయులు, యు రఘు, సి ఎర్రిస్వామి, ఇర్ఫాన్, సునీల్, బ్రి ముక్కన్న, అమిర్ భాష, రమేష్, నాగులు, లక్ష్మన్న, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐముక్తేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

### పాల్గొన్న నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ నరసింహారావు



ఐముక్తేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పెనుకొండ జులై 13 ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని ఐముక్తేశ్వరఆలయంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ గోగిశెట్టి నరసింహారావు, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మున్సిపాలిటీ



అబ్జర్వర్ నరసింహారావును సన్మానిస్తున్న టిడిపి నాయకులు

అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, నాయకులు త్రివేంద్ర, ప్రభంజన్ స్వామి, పులుగూరి శ్రీనివాసులు, బోయ నంజుండ సుబ్రహ్మణ్యం, బోయ సోము, ఆలయ పూజారి ఖన్నా స్వామి తదితరులు పాల్గొని శివుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా కొనసాగాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు నాయకులు తెలిపారు.

## నేటితో సర్ కార్యక్రమానికి ముగియనున్న గడువు

### త్వరితగతిన పూర్తి చేయండి : తహసిల్దార్ హనుమంతు



తహసిల్దార్

అమరాపురం జులై 13 ప్రభాతవార్త

అమరాపురం మండలంలోని ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా సర్ కార్యక్రమానికి నేడు అనగా మంగళ వారం తుది గడువు అని అమరాపురం తహసిల్దార్ హనుమంతు తెలిపారు. దాదాపు మండల వ్యాప్తంగా సర్ కార్యక్రమం ద్వారా మండలంలోని ప్రతి గ్రామంలోని పోలింగ్ కేంద్రాల పరిధిలోని బిఎల్ఓ ల ద్వారా ఓటరు నమోదును పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం మిగిలిన జాబితా ప్రకారం మండల వ్యాప్తంగా 200 ఓటర్లు దాకా తమ నమోదు పత్రం నివేదిక అందజేయాల్సి ఉందని నేటితో పూర్తి చేయడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. అమరాపురం పట్టణంలో 17వ పోలింగ్ స్టేషన్ లో జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని స్థానిక తహసీల్దార్ హనుమంతు, ఎంపీడీవో రామారావు లు రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్ ల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ త్వరితగతిన సర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలనిబిఎల్వోలకు సూచించారు. అఖిలపక్ష నాయకులు ప్రజలు కూడా మిగిలిన ఓట్ల వివరాలను సత్వరమే అందజేసి బిఎల్ఓ లకు సహకరించాలని ఆయన కోరారు. ముఖ్యంగా అన్ని రాజకీయ పార్టీ నాయకులు ప్రజలు సర్ కార్యక్రమం ద్వారా ఓటరు నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని కోరారు. ఒక్కసారి ఓటర్ లిస్ట్ నుండి తొలగిస్తే మరల చేర్చడం చాలా కష్టమని కావున ప్రజలు తమ యొక్క ఓటర్ నమోదును చేయించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు బాబా ఫక్రుద్దీన్ రాఘవేంద్ర రవి శివన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలి



తహశీల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

కంబదూరు, జూలై 13, ప్రభాతవార్త

కంబదూరు మండలం రాళ్ల అనంతపురం సమీపంలోని పెన్నానది పరివాహక ప్రాంతంలో జరుగుతున్న అక్రమ ఇసుక త్రవ్వకాలు, రవాణాపై తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సోమవారం తహశీల్దార్ బాలకిషన్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, పెన్నానది పరివాహక ప్రాంతంలో యథేచ్ఛగా ఇసుక త్రవ్వకాలు చేపట్టి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, దీనివల్ల భూగర్భ జలాల మట్టం క్రమంగా పడిపోతూ గ్రామంలో నీటి సమస్య తీవ్రతరమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ ఇసుక రవాణాపై గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. సంబంధిత అధికారులు వెంటనే ఘటనాస్థలాన్ని పరిశీలించి, అక్రమంగా ఇసుక త్రవ్వకాలు, రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు భీమేష్, అమర్‌నాథ్, రవి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రిమిసైడ్స్ కంపెనీని తనిఖీ చేసిన జిల్లా అధికారి



పంట పొలాలను పరిశీలిస్తున్న జిల్లా అధికారి

గుత్తి, జూలై 13 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని క్రిమిసైడ్స్ పురుగుల మందుల కంపెనీని సోమవారం వ్యవసాయ శాఖ జిల్లా అధికారి సాలు రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మండలంలోని కొత్తపేట, పెద్దవడుగూరు మండలంలోని మిడుతూరు గ్రామాల్లో వేరుశనగ, కంది, పత్తి, సజ్జ పంట పొలాలను పరిశీలించారు. అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుత్తి డివిజన్ వ్యాప్తంగా 59,573 హెక్టార్లు సాధారణ సాగు ఉండగా, ప్రస్తుత సీజన్‌లో కేవలం 34,810 హెక్టార్లలో మాత్రమే పంటలు సాగు అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ వెంకటరాముడు, ఏఓలు మహబూబ్‌బాషా, లలిత, సాంకేతిక అధికారి శశికళ, తదితర వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## బుగ్గరామలింగేశ్వరస్వామి క్షేత్రానికి పోటెత్తిన భక్తజనం

### - కన్నులపండువగా శివపార్వతుల ప్రాకారోత్సవం

తాడిపత్రిఅర్బన్, జూలై 13 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరాలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రాత్రి ప్రకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాసశివరాత్రిని పురస్కరించుకుని శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీపార్వతీదేవి అమ్మవారికి అర్చకులు ఎం.యోగానందకుమార్‌శర్మ, రామకృష్ణశర్మ, మహేష్‌స్వామి, రవిశర్మ, సహదేవశర్మ, శంతన్‌శర్మ, శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి ప్రదోష పూజలు, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, దశవిధ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శివపార్వతుల ప్రాకారోత్సవాన్ని మేళతాళాల నడుమ ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయం పోటెత్తింది. భక్తులు స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, ఇఒ రామాంజనేయులు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఎస్ఐ గౌస్‌బాష ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



శివపార్వతుల ప్రాకారోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## కర్ణాటక నుంచి వచ్చారు...సొంతూరు విద్యార్థులకు చేయూత నిచ్చారు



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దాతలు

### - స్వగ్రామం పాలసముద్రంలో...100 మంది విద్యార్థులకు, ట్రిబుల్ ఐటీ సాధించిన ముగ్గురు విద్యార్థులకు సన్మానం, బహుమతులు

### - బాలరాజు, కనకలక్ష్మి దంపతులచే సేవా కార్యక్రమాలు

గోరంట్ల, జూలై 13 ప్రభాతవార్త

స్వగ్రామం వదిలి కొన్ని సంవత్సరాల క్రితం కర్ణాటకలోని బెంగళూరులో స్థిరపడినప్పటికీ తమ సొంత ఊరి జనంపై ఉన్న మమకారంతో తన సంపాదనలో ఎంతో కొంత భాగం ఊరికి ఉపయోగించాలన్న ముఖ్య ఉద్దేశంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేసి ఆదర్శంగా నిలిచారు గ్రామానికి చెందిన బాలరాజు, కనకలక్ష్మి దంపతులు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని వంద మంది విద్యార్థులకు హెచ్ఎం నీలం అశోక్ సమక్షంలో విద్యార్థులకు పుస్తకాలు మరియు విద్యా సామాగ్రిని అందజేసి చేయూతగా నిలిచారు. అనంతరం ఉపాధ్యాయులు జై చంద్రనాయక్, నాగలీల, సునంద, సంప్రీతిబాయిలను దాతలు ఘనంగా సన్మానించారు.

ట్రిబుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం :

గోరంట్ల మండలంలోని పాలసముద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో 10వ తరగతి ఉత్తీర్ణులై ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులు ప్రీతి, ధనలక్ష్మి, వరుణ్‌సాయిలను దాతలు బాలరాజు, కనకలక్ష్మి దంపతులు అభినందిస్తూ సన్మానించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడిగేపల్లి మాజీ సర్పంచు నరసింహామూర్తి, హైస్కూల్ హెడ్మాస్టర్ రామానుజులుయాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ట్రిబుల్ ఐటీ విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

## రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

**అనంతపురం న్యూటౌన్, జులై 13 ప్రభాతవార్త**

ఎపిసిపి ఎస్ఈఏ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగదీష్, రవికుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ..2004 సెప్టెంబర్ 1కు ముందు ఉద్యోగ నోటిఫికేషన్ పొంది, అనంతరం ప్రభుత్వ సేవలో చేరిన సుమారు 11,000 మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 2003 డీఎస్సీ ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం గతంలో విడుదల చేసిన మెమో నెం.57కు అనుగుణంగా 13.07.2026 సోమవారం రోజున ప్రభుత్వం జీవో నంబరు 53 జారీ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ప్రభుత్వానికి అనంతపురం జిల్లా (ఏపీసీపీఎస్ఈఏ) శాఖ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## నర్సరీకి 70 వేల ఫీజులా




ఫీజుల దోపిడి చేస్తున్న రిసిప్ట్

**అనంతపురం న్యూటౌన్, జులై 13 ప్రభాతవార్త**

అనంత నగరం నడిబొడ్డున ఉన్న ట్రేలిస్ స్కూల్లో నర్సరీ, యూకేజీ, ఎల్కేజీ విద్యార్థులకు 70 వేల నుంచి 80 వేల రూపాయల వరకు ఫీజులు దండుకుంటున్నారని ఆరోపిస్తూ ఏపీ స్టూడెంట్స్ జేఏసీ నేతలు ట్రేలిస్ స్కూల్ వద్ద ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ మాట్లాడుతూ.. భారత దేశంలో ఎక్కడ లేని విధంగా కరువు జిల్లాలో కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు వీళ్ళకు వేల రూపాయలు ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ట్రేలిస్ స్కూల్ లో అయితే పాఠ్యపుస్తకాల పేరుతో ఎనిమిది పుస్తకాలు ఇచ్చి రూ.4200లను ఫీజు కట్టించుకొని ఆ పుస్తకాలను టవర్ క్లాక్ వద్ద ఉన్న జ్యోతి బుక్ స్టాల్లో విక్రయించడం జరుగుతుందని విమర్శించారు. డిఈఓ స్పందించకపోతే కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలియజేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ ధర్నాలో రాష్ట్ర కార్యదర్శులు సతీష్ చౌదరి, వెలుగు ప్రశాంత్, జిల్లా కార్యదర్శిలు విజయ్,రాజేష్, పోలార్డ్ నరేష్,చంద్ర రెడ్డి,కౌండిన్య, ప్రదీప్, ప్రభంజన్ రెడ్డి, సింహాద్రి, గోవర్ధన్, గోవింద్, తదితర విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు మెరుగైన అవకాశం

**అనంతపురం న్యూటౌన్, జులై 13 ప్రభాతవార్త**

డా.బిఆర్.అంబేద్కర్ గురుకులం బి.పేపర్స్ ఐటిఐ/నీట్ కోచింగ్ సెంటర్‌లో పేద విద్యార్థుల కోసం నాణ్యమైన విద్యను అందించే నిమిత్తం ప్రభుత్వం మెరుగైన ఉపాధ్యాయ బృందంతో ఐటిఐ/నీట్‌లో ఇంటర్ విద్యతోపాటు ప్రత్యేక కోచింగ్ గత సంవత్సరం నుంచి నిర్వహించుచున్నదని జిల్లా సమన్వయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. బి.పేపరు ఐటిఐ /నీట్ కోచింగ్ సెంటర్‌లో మిగులు సీట్లు జూనియర్ ఎంపిసిలో ఎస్సీ-2,ఎస్సీ-2 మొత్తం 4, జూనియర్ బైపిసి ఎస్సీ-2, ఎస్సీ-3 మొత్తం 18 ఇందులో జూనియర్ ఎంపిసిలో బిసి-00, ఒసి-00, ఎస్టీ-01 మొత్తం 5కాగా బైపిసిలో బిసి-00, ఒసి-01, ఎస్టీ-02. ఎస్ఎస్‌సి మార్చి 2026లో 500 మార్కులు, ఆపై మార్కులు వచ్చిన ఎంట్రెన్స్ వ్రాసిన, వ్రాయని విద్యార్థులు మిగిలిన సాంఘిక సంక్షేమ కళాశాలలో చేరిన విద్యార్థులు కూడా స్పాట్ అడ్మిషన్ కోసం 16న బి.పప్పూరు గురుకుల కళాశాలకు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని తెలియజేశారు. సెలక్షన్స్‌లో ఆరోజు వచ్చిన విద్యార్థుల ఎస్సీ మెరిట్ ఆధారంగా ఖాళీలను నింపబడునని తెలియజేశారు.

### గిరిజన గురుకులం రెసిడెన్షియల్ పాఠశాలలో (గొల్లలదొడ్డి) జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలి..



వినతిపత్రం అందజేస్తున్న గిరిజన విద్యార్థి సంఘం నాయకులు

**అనంతపురం న్యూటౌన్, జులై 13 ప్రభాతవార్త**

గిరిజన గురుకులం రెసిడెన్షియల్ పాఠశాలలో (గొల్లలదొడ్డి) జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని శివకుమార్ నాయక్, మల్లికార్జున నాయక్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావుకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలోని గిరిజన గురుకులం రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రిన్సిపల్‌గా పని చేసినటువంటి విజయ్ కుమార్ చేసినటువంటి అవినీతి అక్రమాలపై తక్షణం విచారణ జరిపించి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## వైద్య విద్యార్థినిని వేదిస్తున్న ఆగంతకుడు ఎవరు

**- నిందితున్ని వెంటనే అరెస్టు చేయాలి : సాకే హరి**



మాట్లాడుతున్న సాకే హరి

**అనంతపురం న్యూటౌన్, జులై 13 ప్రభాతవార్త**

వైద్య విద్యార్థిని వరసగా వేధిస్తున్న నిందితున్ని వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ శంకర్ నాయక్‌ని సిపిఐ ఏంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు బి సురేష్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి వేమన, ఐఎఫ్ టీయూ నగర కార్యదర్శి దావీద్, ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ నేతలు శ్రీధర్, యుగంధర్‌లు కలసి వైద్య విద్యార్థిని వేధింపులకు గురి చేస్తున్న నిందితున్నీ వెంటనే గుర్తించిచర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో అనేక అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నయన్న విషయం అందరికీ తెలుసన్నారు. వైద్యవిద్యార్థిని పట్ల పలు దఫాలుగా అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురి చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని ఏకంగా అవుట్ పోస్ట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం దారుణ మన్నారు. కావున పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించాలని లేదంటే మరింత దారుణాలు జరిగే అవకాశం లేకపోలేదన్నారు. త్వరలో ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలు అరాచకాలపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## కల్లుమడిలో చోరీ

**శింగనమల, జులై 13 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో ఆదివారం రాత్రి కుసుమ దేవేందర్‌రెడ్డి ఇంట్లో చోరీ జరిగిందని శింగనమల ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఆదివారం రాత్రి కుసుమ దేవేందర్‌రెడ్డి ఇంట్లో 15 తులాల బంగారం తీసుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారని, దొంగతనం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎర్రగుంట్ల గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి..

**11 మంది జూదరులు అరెస్ట్ - రూ.53,700 నగదు స్వాధీనం..**



జూదరులను అరెస్ట్ చూపుతున్న పోలీసులు

**గార్లదిన్నె, జులై 13,ప్రభాత వార్త**

గార్లదిన్నె మండలంలోని ఎర్రగుంట్ల గ్రామ పరిసర వ్యవసాయ పొలాల్లో అక్రమంగా పేకాట ఆడుతున్న 11 మంది వ్యక్తులను పోలీసులు పట్టుకుని వారి వద్ద నుంచి రూ.53,700 నగదును స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడి నిర్వహించిన పోలీసులు పేకాటలో పాల్గొంటున్న వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పేకాట నిర్వహిస్తున్న నిర్వాహకుడు శ్యామగారి విజయభాస్కర్ రెడ్డితో పాటు ధరూరు చంద్రశేఖర్ (కమూలపురం కొట్టాల), పెమ్మాక సుదీర్ రెడ్డి (తరిమెల), కిలారి సూర్యనారాయణ (సిరివరం), సొంటి సతీష్ (బుడేడు), కొండాపురం రవీంద్ర రెడ్డి, సద్దల పెద్ది రెడ్డి, పోస నాగప్ప (కల్లూరు), వేముల బద్రీనాథ్ (కల్లూరు), షేక్ మహబూబ్ బాషా అలియాస్ డిష్ బాషా (కల్లూరు), కోవిలద్దినే లక్ష్మికాంత్ రెడ్డి (గజరాంపల్లి)లను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.53,700 నగదు, పేకాట సామగ్రిని స్వాధీనం చేసుకుని, సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అక్రమ జూద కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డి.సీఎం త్వరగా కోలుకోవాలని ప్రత్యేకపూజలు



దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మురళికృష్ణ

**బుక్కరాయసముద్రం జూలై 13 ప్రభాతవార్త**

ఎపి డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత కొనెదలపవన్ కళ్యాణ్ త్వరగా ఆరోగ్యంతో కోలుకోవాలని శింగనమల నియోజకవర్గం ఇన్‌చార్జి సాకే మురళికృష్ణ ఆధ్వర్యంలో సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని హజరత్ సయ్యద్ షావలి మరియంబిమ్మ దర్గాలో,హిందూ దేవాలయం లోని వీరభద్ర స్వామి, కల్వరి చర్చిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు శస్త్రచికిత్స జరగడం బాధాకం, ఆయన కోట్లాదిమంది ప్రజల ఆశాజ్యోతి, సమాజం మార్పుకోసం పేద ప్రజల కష్టాలను తీర్చడం కోసం నిరంతరం శ్రమించే అరుదైన వ్యక్తిత్వం ఆయనది, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం సమాజ శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తరునంలో ఇలా జరగడం బాదాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మురళికృష్ణ తోపాటు, జిల్లా కార్యదర్శి చొప్ప చంద్రశేఖర్, మండల కన్వీనర్ ఎర్రిస్వామి, మైనార్టీ నాయకులు అరటి తాహిర్, సుమనన, రమేష్, సాయి తదితిరులు పాల్గొన్నారు.

## టీబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం



టీబీ వ్యాధి పై అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

**బుక్కరాయసముద్రం జూలై 13 ప్రభాతవార్త**

టీబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం వైద్యాదికారి షర్మిల ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం గ్రామ సచివాలయం -1 డ్రామా హాల్ నందు టీబీ వ్యాధి అనుమానం ఉన్నవారకి, టీబి రోగులతో సన్నహితంగా ఉన్న కుటుంబ సభ్యలకు 60 సంవత్సరాల పైబడిన వారికి మధుమేహం ఉన్నవారకి దీర్ఘకాలికంగా దగున్న ఉన్నవారికి, గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికులకు ఉచితంగా ఎక్స్ రే తీయడమైనది. వీరిలో ఎవరికైనా టీబీ నిర్ధారణ అయితే వెంటనే వారికి ఎన్ టిఈపి కింద ఉచితంగా టీబీ చికిత్స ప్రారంబిస్తారు. మండలంలో టీబీ ముక్త భారత్ అబియాన్ అవగాహన కార్యక్రమం లో భాగంగా 14వతేది జంతులూరు, 15 సిద్దరాంపురం, 16 పొడరాళ్ళ గ్రామాల్లో టీబీ వ్యాది పై అవగాహన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యమ్రంలో సీహెచ్ఓ మోహన్‌రావు తోపాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు బ్యాంకుగా వడ్డెర్లు.. రాజకీయ పదవుల్లో ఎందుకు వెనుకబాటు?

**- గవర్నర్ కోటా ఎమ్మెల్సీ వడ్డెరలకు కేటాయించాలి**



ఐక్యతను చాటుకుంటున్న వడ్డెర్ల సంఘం నాయకులు

**అనంతపురం కల్చరల్, జూలై 13 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం, ఉమ్మడి అనంతపురం జిల్లా ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వడ్డెర సమాజ రాజకీయ భవిష్యత్తుపై విస్తృత స్థాయి చర్చ జరిగింది. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వర్గాల్లో ఒకటైన వడ్డెర సమాజానికి రాజకీయంగా తగిన గుర్తింపు, ప్రాతినిధ్యం కల్పించాలని నాయకులు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. ముఖ్యంగా గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవిని వడ్డెర సమాజానికి కేటాయించాలని, వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని, రాష్ట్ర కార్పొరేషన్లలో చైర్మన్ పదవులు, నామినేటెడ్ పోస్టులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత ప్రాధాన్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి, హిందూపూర్ పార్లమెంట్ టీడీపీ మాజీ అధ్యక్షుడు కొల్లకుంట వడ్డే అంజినప్ప, మల్లెల జయరాం, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు కుంచపు వెంకటేష్, టీడీపీ ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమప్ప మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా వడ్డెర సమాజానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవిని వడ్డెరలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు, గోరంట్ల మండల వడ్డెర సంఘం సీనియర్ నాయకుడు, మార్కెట్ యార్డు డైరెక్టర్ వడ్డే అమర్నాథ్, వడ్డే రామాంజనేయులు, పెనుకొండ మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు వడ్డే యల్లప్ప, అనంతపురం వడ్డెర సంఘం యూత్ అధ్యక్షుడు వడ్డే నాగార్జున, పెనుకొండ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పల్లవరాజు, పరిగి వడ్డే గిరీష్, ఉమ్మడి అనంతపురం జిల్లా వడ్డెర సంఘం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం చివరలో "వడ్డెరలకు రాజకీయ న్యాయం చేయాలి.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ వెంటనే కేటాయించాలి" అనే తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

## జడ్పీ సిఇఓను కలిసిన నూతన డిడిఓలు



జడ్పీ సిఇఓకు పుష్పగుచ్ఛం అందిస్తున్న డిడిఓలు

**అనంతపురం సిటీ, జులై 13 ప్రభాతవార్త**

నూతనంగా నియమితులైన డిడిఓలు జడ్పీ సిఇఓ విజయలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిశారు. పదోన్నతులలో భాగంగా గుంతకల్లు డిడిఓగా నియమితులైన జిఎన్ఎస్ రెడ్డి కళ్యాణదుర్గం డిడిఓగా నియమితులైన అమానుల్లయ్యలు సోమవారం సిఇఓను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించి పరిపాలన సజావుగా జరిగేలాచూడాలని నూతన డిడిఓలకు జడ్పీ సిఇఓ విజయలక్ష్మి సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియలో సాంకేతిక సమస్యలను పరిష్కరించండి

**- వైసిపి బూత్ కమిటీ అధ్యక్షులు మార్‌నాథ్‌రెడ్డి**



సర్ ప్రక్రియను పరిశీలిస్తున్న వైసిపి బూత్ కమిటీ అధ్యక్షులు మార్‌నాథ్‌రెడ్డి

**అనంతపురం సిటీ, జులై 13 ప్రభాతవార్త**

సర్ ప్రక్రియలో ఓటర్ల నమోదు, డిజిటలైజేషన్‌లలో లోపాలు, సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని వైసిపి బూత్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎద్దుల మార్‌నాథ్‌రెడ్డి సూచించారు. నగరంలోని 193, 176 బూతుల పరిధిలో జరుగుతున్న ఈఎఫ్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిజిటలైజేషన్ ఫారాల పరిశీలన, నమోదు ప్రక్రియలో పాటిస్తున్న విధానాలను పరిశీలించి కొన్ని లోపాలు, సాంకేతిక సమస్యలను గుర్తించి సంబంధిత బిఎల్ఓల దృష్టికి తీసుకెళ్లారు. అర్హత కలిగి ఓటర్ల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, ఏ ఒక్క ఓటరు ఓటు హక్కు నష్టపోకుండా చూడాలని ఆయన సూచించారు. అదే విధంగా ఎన్నికలప్రక్రియలో పారదర్శకత, కచ్చితత్వం అత్యంత ముఖ్యమని అన్ని రాజకీయ పార్టీల బిఎల్ఏలకు అవసరమైన సమాచారం సమానంగా అందించాలని సూచించారు. అదే వధంగా డిజిటిటలైజేషన్ ప్రక్రియలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఏలు నారాయణస్వామి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు - ఎస్ఐ ప్రసాద్

**శింగనమల, జులై 13 ప్రభాతవార్త**

మండల పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శింగనమల ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల పరిధిలో అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్, ట్రాక్టర్, జేసిబిలను స్వాధీనం చేసుకుని అక్రమంగా ఇసుక తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అశోక్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల స్పోర్ట్స్ ఛాంపియన్సిప్ పోటీలు.



**బెలుగుప్ప జూలై 13 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రోజున మండల పరిషత్ అధికారి టి లక్ష్మీనారాయణ మండల విద్యాధి కారులుగోవిందరాజులుహరికృష్ణ ఆధ్వర్యంలో 15వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్పోర్ట్స్ ఛాంపియన్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ వారి సౌజన్యంతో అండర్ 14 బాల బాలికలకబడ్డీ కోకోఅథ్లెట్ క్స్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు 15వ తేదీన బుధవారం 17వ తేదీన అత్తిలిటిక్స్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీలలో అన్ని యాజమాన్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చునని 01/01/2013 తరువాత జన్మించిన వారు ఈ పోటీలలో పాల్గొనుటకు అర్హులు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ పదవ తరగతి 2027 కార్యక్రమాన్ని విరమించండి

**- ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి**



ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి

**అనంతపురం న్యూటౌన్, జులై 13 ప్రభాతవార్త**

ప్రస్తుతము ఎస్‌సిఇ ఆర్‌టి వారు విడుదల చేసిన మిషన్ పదవ తరగతి 2027 కార్యక్రమం సోమవారం నుండి నవంబర్ వరకు పదవ తరగతి విద్యార్థులకు ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు తరగతులు నిర్వహించి బోధించాలని ఆదేశించడం అన్యాయమని ఈ కార్యక్రమాన్ని తక్షణమే విరమింప చేయాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దూర ప్రాంతాల నుండి బడుగు బలహీన వర్గాల పిల్లలు నిత్యము కాలి నడకన, సైకిల్‌లలో ప్రతి రోజూ పాఠశాలకు 3 నుంచి 5 కిలోమీటర్ల నుండి రావడం జరుగుతున్నది. వారికి ఇంటికి వెళ్ళుటకు ముఖ్యంగా అమ్మాయిలకు ఇబ్బందికరం. పబ్లిక్ పరీక్షలు మార్చి మాసంలో ప్రారంభం అవుతాయి కాబట్టి ఇప్పటి నుండే ఇలాంటి కార్యక్రమం మొదలు పెట్టి పిల్లలను మానసికంగా ఇబ్బందికి గురి చేయడం మంచి పరిణామం కాదు. కావున మిషన్ పదవ తరగతి మార్చి 2027 కార్యక్రమం విరమించాలని ఎస్‌టియు జిల్లా శాఖ పక్షాన కోరుతున్నామన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శైవాలయాలు

**-ఆరుద్ర నక్షత్రం మాస శివరాత్రి సందర్భంగా విశేష పూజలు**



గవిసిద్ధేశ్వరస్వామి మూలవిరాట్‌కు అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 13 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని శైవాలయాలు స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం జేష్ట మాసం బహుళ చతుర్ధశి సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. శివుడికి ప్రీతిపాత్రమైన అరుద్ర నక్షత్రంలో మాస శివరాత్రి కూడా కలిసి రావడంతో పట్టణంలోని పురాతన మల్లేశ్వర స్వామి, ప్రసిద్ధ గవిమఠం లోని గవిసిద్దేశ్వరస్వామి ఆలయాల్లో స్వామివార్లకు విశేష పూజలు కొనసాగియి. ప్రాతః కాలంలో స్వామివార్ల మూలవిరాట్‌లకు రుద్రాభిషేకాలు,



మల్లేశ్వరస్వామికు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

విశేష పూజలు, బిల్వార్చణలు కొనసాగాయి. తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయాలకు పెద్దఎత్తున తరలిరాగా స్వామివార్ల దర్శనం కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ఈ సందర్భంగా అర్చకులు అంపయ్యస్వామి, విరుపాక్షిస్వామి మాట్లాడుతూ ఆరుద్ర నక్షత్రం శివుని తాండవ స్వరూపమైన నటరాజునికి అత్యంత ప్రీతిపాత్రమైనదని మాస శివరా త్రి తిథి, ఆరుద్ర నక్షత్రం ఒకే రోజున కలిస్తే దానిని మరింత పుణ్యప్రదమైన యోగంగా భావిస్తారన్నారు. ఈరోజున శివలింగాభిషేకం, రుద్రాభిషేకం, బిల్వదళార్చన, ఓం నమః శివాయ జపం చేయడం విశేష ఫలితాలను ఇస్తుందని ఆగమాలు, పురాణాలు పేర్కొంటున్నాయన్నారు. ఈరోజు ఉపవాసం ఉండి రాత్రి జాగరణ చేసి శివున్ని ధ్యానం చేస్తే పాపక్షయం, మనశ్శాంతి, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలుగుతుందని వివరించారు.

## వినియోగంలోకి ఉరవకొండ 'అగ్రి టెస్టింగ్ ల్యాబ్'

**-ఎరువులు, విత్తనాల నాణ్యత పరీక్షలకు పరికరాలు సిద్ధం**



తెరుచుకున్న అగ్రి టెస్టింగ్ ల్యాబ్

**వార్త ప్రభావం**

**ఉరవకొండ, జూలై 13 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలోగల అగ్రి టెస్టింగ్ ల్యాబ్ వినియోగంలోకి వచ్చింది. సోమవారం ల్యాబ్‌ను



పరీక్షల కోసం పరికరాలను సిద్ద చేసిన దృశ్యం

తెరిచి ల్యాబ్ లోపల, బయట శుభ్రం చేసి అందులోని పరికరాలు, కెమికల్స్ తదితరాలను విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల నాణ్యత పరీక్షల కోసం సిద్ధం చేశారు. ఈనెల 3వ తేదీన 'వార్త'లో "అగ్రి టెస్టింగ్ ల్యాబ్ మూతబడినట్లేనా..?!" అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు స్పందించారు. అన్ని అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను వినియోగంలోకి తీసుకొని రావాలని స్థానిక అధికారులకు ఆదేశాలు చేశారు. ఈక్రమంలోనే ఉరవకొండ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ వినియోగంలోకి వచ్చింది. ఈ ల్యాబ్‌కు మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు అనలిస్టుగా, యం.ప్రియాంక జూనియర్ అనలిస్టు ఫర్ సీడ్స్, యం.రామన్న జూనియర్ అనలిస్టు ఫర్ ఫెర్టిలైజర్స్‌గా తిరిగి బాధ్యతలు చేపట్టారు. వీరితోపాటు పశుసంవర్ధకశాఖ నుండి వెటర్నరీ అసిస్టెంట్ సులోచన కూడా బాధ్యతలు చేపట్టారు. కాగా ఉరవకొండలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను మళ్లీ వినియోగంలోకి తేవడంపై నియోజకవర్గంలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటింటికే వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు స్వీకరణ

**- నియోజకవర్గ టిడిపి సర్ పరిశీలకులు దేగల కృష్ణమూర్తి**

**శింగనమల, జులై 13 ప్రభాతవార్త**

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా అధికారులు వేగంగా చేపడుతున్నట్లు అందులో టిడిపి నియోజకవర్గ సర్ పరిశీలకులు దేగల కృష్ణమూర్తి పర్యవేక్షణలో క్లస్టర్-3 ఇన్‌చార్జ ముంత నరేష్ ఆధ్వర్యంలో బిఎల్ఏ షేక్షావలి సహకారంతో మండల పరిధిలోని ఆకులేడు, మదిరేపల్లి గ్రామాలలోని బూతులలో సోమవారం ఇంటింటికే వెళ్లి సంబంధిత బిఎల్ఓల ఆధ్వర్యంలో ఎన్యుమరేషన్ ఫారాలు సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఈ ప్రక్రియలో మిగిలి పోకుండా ప్రతి ఇంటినీ బిఎల్ఓలతో కలిసి బిఎల్ఏలో సందర్శించి ఓటర్లకు అవగాహన కల్పించి ఫారాలు నింపడంలో సహాయం చేయాలని, అవసరమైన వివరాలను సేకరించి సకాలంలో బిఎల్ఓలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు నరసింహారెడ్డి, నిరంజన్‌రెడ్డి, బిఎల్ఏ షేక్షావలి, కోయగూర పెద్దన్న, సాకే రవీంద్ర, అక్బర్, నారాయణస్వామి, మహబూబ్‌బాషా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF MY NAME AND FATHER NAME**

I, KHAJI SYED SHABBEER BASHA (Old Name) S/o.KS ISMAIL SAHEB (Old Name) Resident of DNO. 5-240A, Balijapeta, TALUPULA Mardal, Anantapur Dt., A.P., Here by declare that I have changed my Name **KHAJISYED SHABEERBASHA** (New Name) S/o. KHAJI SYED ISMAIL SAHEB (New Name).

**CHANGE OF NAME**

I, BUKKARAYA SAMUDRAM GULAM KHAJA SAHEB (Old Name) S/o BUKKARAYA SAMUDRAM ABDUL KHAYUM residing at # 25-416-A, Momin Street, Old Town, Anantapuramu - 515001, Anantapuramu (Dist.), AP. Changing my name from BUKKARAYA SAMUDRAM GULAM KHAJA SAHEB to **BUKKARAYA SAMUDRAM GULAM KHAWAZA** (New Name). Hence for, I am being called as **BUKKARAYA SAMUDRAM GULAM KHAWAZA** for all purposes.

**CHANGE OF NAME**

I KOTA SASHIKALA (old name) W/o KOTA PRAKASH, residing at 7/220, Prakash Road, Anantapur, Ananthapuramu, 515001, A.P. Changing my name from KOTA SASHIKALA (old name) to **KOTA SASIKALA** (new name), Hence forth, I am being **KOTA SASIKALA** for all transactions.

**CHANGE OF NAME**

I, ALLAPUREDDY NIRANJAN (old name) S/o ALLAPUREDDY GOVINDA REDDY residing at 11/1/23, Plot No.7, Lakshmi Venkateswara Apartment, Aravinda Nagar, Anantapur, 515001, A.P. Changing my name from ALLAPUREDDY NIRANJAN (old name) to **ALLAPUREDDY NIRANJAN REDDY** (new name). Hence forth, I am being **ALLAPUREDDY NIRANJAN REDDY** for all transactions

**CHANGE OF NAME**

I, KOTA KAVYA (old name) W/o KOTA HARISH KUMAR, residing at 7-220, Prakash Road, Anantapur, Ananthapuramu, 515001, A.P. Changing my name from KOTA KAVYA (old name) to **VIRUPAPUR KUMARI KAVYA** (new name). Hence forth, I am being **VIRUPAPUR KUMARI KAVYA** for all transactions

04ATP13.qxd:04ATP13.qxd 14/07/26 11:13 PM Page 1



# ఉపాధిలో ప్రతిదీ 'పైస్థాచికమేనా..!

- అధికారుల తీరుపై ఉపాధిహామీ క్షేత్రసహాయకుని అర్ధనగ్న నిరసన
- స్థానిక నాయకులకు తలొగ్గి తన కడుపు కొట్టారంటూ ఆరోపణ



ఎంపీడీవో కార్యాలయం ఎదుట రంగస్వామి అర్ధనగ్న నిరసన

**యాడికి(తాడిపత్రి), జులై 13, ప్రభాతవార్త:** స్థానిక నాయకుల ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లొంగిన అధికారులు తన కుటుంబాన్ని రోడ్డున పడేశారంటూ నిట్టూరు గ్రామ ఉపాధిహామీ క్షేత్ర సహాయకుడు రంగస్వామి సోమవారం వినూత్న నిరసనకు దిగాడు. ఉపాధి పనులు కల్పిస్తానని చెప్పినా, మస్తర్లు తీసుకొని పోయినా పనులు కల్పించకుండా అడ్డుకున్న అధికారులు తననే పనులు కల్పించడం లేదంటూ నిందించడం ఎంత వరకు సమంజసమంటూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట అర్ధనగ్నంగా కూర్చొని నిరసన తెలిపాడు. తాను పనులు కల్పించిన కూలీలకు సంబంధించిన మస్తర్లు, తాను పలుసార్లు అధికారుల తీరుపై పీజీఆర్ఎస్‌లో చేసిన ఫిర్యాదుల నకల్లను ముందరేసుకొని తన వేదనను వినిపించాడు. తమకు అనుకూలురైన ఎఫ్ఏలకు వత్తాసు పలుకుతూ నాయకుల అడుగులకు మడుగులొత్తుతున్నారని ఎంపీడీవో, ఏపీవోలపై విమర్శలు గుప్పించాడు. రెండేళ్లుగా తనను విధుల నుంచి తప్పించడానికి, మరొకరికి అవకాశం కల్పించడానికి ఏపీవో కుట్రలు పన్నుతున్నాడని రంగస్వామి ఆరోపించాడు. ఉన్నతాధికారులు కూడా తన బాధను విన్నారు తప్ప భరోసా కల్పించలేకపోయారని, స్థానిక రాజకీయాలతో తామేమీ చేయలేని పరిస్థితి ఏర్పడిందని ఉన్నతాధికారులకు చెబుతూ ఎంపీడీవో, ఏపీవో తనకు అన్యాయం చేస్తున్నారని రంగస్వామి ఆరోపించాడు. ఉపాధిహామీ పథకంలో ఇక్కడ ప్రతిదీ పైస్థాచికంగా మారిందని, తన పరిస్థితిని గమనించి ఉన్నతాధికారులు, ప్రజా సంఘాల నాయకులు న్యాయం చేయాలని అతను కోరాడు. అధికారుల నుంచి ఎలాంటి స్పందన లభించక పోవడంతో మంగళవారం తన భార్య, పిల్లలతో ఎంపీడీవో కార్యాలయం ప్రధాన గేటు వద్ద నిరసన దీక్ష చేపడతానని రంగస్వామి పేర్కొన్నాడు.

# విలేజ్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జె.సి



విలేజ్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, జూలై 13 ప్రభాతవార్త** పెద్దపప్పూరు మండలం చిన్నఎక్కలూరు గ్రామంలోని పంచాయతీ కార్యాలయంతో పాటు విలేజ్ క్లినిక్‌ను సోమవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి గ్రామ ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విలేజ్ క్లినిక్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అదేవిధంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు తమ సమస్యలను పంచాయతీ కార్యాలయంలో విన్నవిస్తే ఆయా శాఖల అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఎమ్మెల్యే తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతా యుతంగా పని చేయండి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

- పరిపాలన అధికారులుగా ఇద్దరికి పదోన్నతులు



పదోన్నతుల ఉత్తర్వులు అందజేస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం సిటీ, జులై 13 ప్రభాతవార్త** పదోన్నతులు బాధ్యతను పెంచుతాయని, బాధ్యతా యుతంగా పని చేసి సంస్థకు గుర్తింపు తేవాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సూచించారు. జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తున్న ఇద్దరు సీనియర్ సహాయకులకు పరిపాలన అధికారులుగా నియమిస్తూ సోమవారం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులు మీదుగా ఉత్తర్వులు అందించారు. అరుణ కుమారిణి అనంతపురం మండల పరిషత్, మాధవిని గుంతకల్లు మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారులుగా పదోన్నతులపై నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమ పాలక వర్గ హయాంలో అత్యధిక మంది ఉద్యోగులకు పదోన్నతులు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు జవాబు దారీ తనంగా పని చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో జడ్పి సిఇఒ విజయలక్ష్మి, డిప్యూటీ సీఈఒ మల్లికార్జున, కార్యాలయ ఏఓలు రియాజ్, విజయభాస్కర్‌రెడ్డి, సిబ్బంది మాధవి తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీడీ



హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న డిడి

**అనంతపురం న్యూటౌన్, జులై 13 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీగా ఈ నెల 2న బాధ్యతలు స్వీకరించిన రాజేశ్వరమ్మ జిల్లాకు వచ్చిన తర్వాత మొదటిసారి సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని పలు హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట గిల్డప్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న ఎస్సీ గర్ల్స్ ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ ను తనిఖీ చేశారు. అలాగే సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న రెండు ఎస్సీ బాయ్స్ ప్రీ మెట్రిక్ హాస్టల్స్ ను కూడా తనిఖీ చేశారు. హాస్టల్స్ లో విద్యార్థులతో మాట్లాడారు. అలాగే గదులను, మరుగుదొడ్లను, వంట గదులను, నిత్యావసర సరుకులను, భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనం పెట్టాలని, వార్డెన్లు సమయపాల పాటించాలని వార్డెన్లకు సూచించారు. ఇకనుంచి ప్రతిరోజు హాస్టల్స్ తనిఖీ చేస్తానని, హాస్టల్స్ తనిఖీలకు వచ్చినప్పుడు ఏమైనా లోపాలు ఉంటే బాధ్యుల పైన కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాము నాయక్, వార్డెన్లు వసంత, అనిత, లక్ష్మినారాయణ, నాగార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కన్న కొడుకును తల్లే కడతేర్చింది...!

వేధింపులు తాళలేక క్షణికావేశంలో హత్య

**అనంతపురం క్రైమ్ జూలై 13 ప్రభాతవార్త** నవ మాసాలు మోసి కని పెంచిన కన్న కొడుకునే ఓ తల్లి కడతేర్చింది. కు కొడుకు వేధింపులను తాళలేక ఈ అఘాయిత్యానికి ఒడి కట్టింది. ఈ ఘటన సోమవారం రాత్రి అనంతపురం నగర నడిబొడ్డున మొదటి రోడ్డులో చోటుచేసుకుంది. మూడో పట్టణ పోలీసుల కథనం మేరకు బ్రహ్మయ్య సునీత దంపతులకు చెందిన సురేంద్ర వడ్రంగి పని చేసేవాడు. తల్లి టైలరింగ్ వృత్తిని చేసుకుని జీవనం సాగించేది. అయితే సురేంద్ర చెడు వ్యసనాలకు బానిసగా మారి తల్లిదండ్రులను నిత్యం హింసించేవాడు. ఇందులో భాగంగానే సోమవారం రాత్రి కూడా ఇంటికి వచ్చిన సురేంద్ర తన తల్లితో గొడవపడ్డాడు. డబ్బులు ఇవ్వమంటూ వేధించసాగాడు. దీంతో సహనం కోల్పోయిన ఆ తల్లి అక్కడే ఉన్న కత్తెరతో కడుపులోకి పొడిచింది. ఇదంతా క్షణికావేశంలోనే జరిగిపోయింది. అయితే తీవ్ర గాయాల పాలైన సురేంద్ర అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. వెంటనే ఆ తల్లి ఈ నేరం తానేచేశానంటూ పోలీసుల ఎదుట లొంగిపోయింది. సంఘటన తెలుసుకున్న మూడో పట్టణ పోలీసులు సంఘటనా స్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.



సురేంద్ర మృతదేహం

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇరువైపులా రహదారులపై ఆక్రమణల తొలగింపు

**అనంతపురం, జులై 13 ప్రభాతవార్త బ్యూరో** ఆసుపత్రి ముందు ఉన్న ఆక్రమణల కారణంగా ఆసుపత్రికి వచ్చే మహిళలు, రోగులు, వారి సహాయకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని.. ప్రజల నుంచి పలుమార్లు ఫిర్యాదులు అందడంతో సోమవారం ఆక్రమణల తొలగింపు చేపట్టారు. ప్రజల భద్రత, సౌకర్యం, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఉండేలా ఆక్రమణలను తొలగించామని పోలీసు శాఖ సహకారంతో ఈకార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఎవరికీ ఎలాంటి ఆస్తి నష్టం లేదా ఇతర నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు తెలియజేశారు. అందిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని, ప్రజల భద్రత, సౌకర్యం, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఉండేలా సోమవారం ఆక్రమణలను తొలగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రహదారిపై ఉన్న ఆక్రమణలను మాత్రమే తొలగించాము. చుట్టుపక్కల ఉన్న శాశ్వత కట్టడాలకు లేదా ఇతర ఆస్తులకు ఎలాంటి నష్టం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాము. పోలీసు శాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ ప్రక్రియలో ఎవరికీ ఎలాంటి ఆస్తి నష్టం లేదా ఇతర నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని తెలియజేస్తున్నాము. ప్రజల భద్రత, సౌకర్యం, ట్రాఫిక్ సౌలభ్యం మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పరిసరాల్లో ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ చర్య పూర్తిగా ప్రజల సౌకర్యార్థం, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే చేపట్టినదని తెలియజేస్తున్నాము. ఈ విషయాన్ని పాత్రికేయ మిత్రులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలందరూ అర్థం చేసుకుని సహకరించాలని మనవి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# వార్త పత్రిక కథనానికి స్పందించిన ఎమ్మెల్యే అమిలినేని

తిమ్మాపురం గురుకుల పాఠశాల నీటి సమస్యకు తక్షణ చర్యలు

**కంబదూరు, జూలై 13, ప్రభాతవార్త** కంబదూరు మండలం తిమ్మాపురంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో నెలకొన్న మంచినీటి సమస్యపై జాతీయ తెలుగు దినపత్రిక వార్తలో 13 వ తేదీన ప్రచురితమైన కథనానికి స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వెంటనే స్పందించారు. సోమవారం ఉదయమే స్థానిక నాయకులు, సంబంధిత అధికారులను పాఠశాలకు పంపించి అక్కడి పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థినీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే ట్యాంకర్ల ద్వారా తాగునీరు, ఇతర అవసరాలకు అవసరమైన నీటిని సరఫరా చేయించారు. శాశ్వత పరిష్కారంలో భాగంగా జియాలజిస్ట్‌ను పంపించి బోరు పాయింట్లను గుర్తించే ప్రక్రియ చేపట్టామని, రెండు నుంచి మూడు రోజుల్లో పాఠశాల ఆవరణలో బోరుబావులను తవ్వించి నీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. అప్పటి వరకు ట్యాంకర్ల ద్వారానే నిరంతర నీటి సరఫరా కొనసాగుతుందని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు పాఠశాలసిబ్బందికి వెల్లడించాయి. నీటి సమస్యపై వెంటనే స్పందించి చర్యలుచేపట్టిన ఎమ్మెల్యే సురేంద్రబాబుకు పాఠశాల సిబ్బంది, విద్యార్థినీలు, ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.



ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



విద్యార్థినీలకు అవసరమైన నీటిని ట్యాంకర్ ద్వారా అందజేస్తున్న నాయకులు

# ప్రతి ఫిర్యాదుకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**పుట్టపర్తి, జులై 13, ప్రభాతవార్త** పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారా అందే ప్రతి ఫిర్యాదుకు చట్ట పరిధిలో విచారించి న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రజల నుండి మొత్తం 70 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారుతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను ఓర్పుతో తెలుసుకున్నారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, చట్టపరమైన అంశాల్లో పారదర్శకంగా విచారణ చేపట్టాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని, అదే సమస్యపై ప్రజలు మళ్లీ మళ్లీ ఫిర్యాదు చేయాల్సిన పరిస్థితి రాకుండా సమగ్రంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అంకిత, డీటీఆర్‌బీ సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి, ఎయిర్‌పోర్ట్ సీఐ బొజ్జప్ప, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మనిషి అభివృద్ధికి అక్షరమే ఆయుధం

ఎస్కే యూనివర్సిటీ విసి జ్యోతి కుమార్



ఎస్ కె యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ జ్యోతి కుమార్‌కు పుస్తకాలు అందజేస్తున్న డాక్టర్ నాగేంద్ర

**అనంతపురం, జులై 13, (ప్రభాతవార్త బ్యూరో)** మనిషి అభివృద్ధి చెందడానికి చదువు మాత్రమే దారి చూపుతుందని, ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థాయిలో కొనసాగాలని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎన్ వి ఆర్ జ్యోతి కుమార్ ఆకాంక్షించారు. కృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో అకడమిక్ కన్సల్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ నానీల నాగేంద్ర తను రచించిన "మన నానీలు" అలాగే తన పిహెచ్డి సిద్ధాంత గ్రంథమైన" రాచపాలెం సాహిత్య విమర్శ సమగ్ర అధ్యయనం", రాచపాలెం గారి వ్యాసాలకు సంపాదకుడు వ్యవహరించి ముద్రించిన "విమర్శ వరణం " పతికి రమేష్ నారాయణ ఆంగ్లాను వాదం చేసిన "నాగేంద్ర నానీలు" తదితర పుస్తకాలను శ్రీకృష్ణదేవరాయ విద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎన్ వి ఆర్ జ్యోతి కుమార్ గారికి డాక్టర్ నానీల నాగేంద్ర, తెలుగు శాఖ పరిశోధక విద్యార్థి నల్లబోతుల అరుణ్ కుమార్ జేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్ర సాహిత్యాన్ని మెచ్చుకుంటూ, సాహితీ రంగంలో చురుకైన పాత్ర వహించాలని భవిష్యత్తులో మరిన్ని సాహిత్య పుస్తకాలు వెలువరించాలని, సాహిత్యం ద్వారా సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఉపకులపతి ఆచార్య ఎన్. వి. ఆర్. జ్యోతి కుమార్ అభినందించారు.

# అనంతపురం డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ ఈబీ దేవి కడపకు బదిలీ..

అనంత నూతన డీఎంహెచ్ఓగా డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు..
అనంతపురం సర్వజనాస్పత్రి సీ.ఎస్.ఆర్ఎంఓగా డాక్టర్ శ్రీనివాసరెడ్డి



బదిలీ అయిన డీఎంహెచ్ఓ డాక్టర్ ఈ. బి. దేవి

**అనంతపురం క్రైమ్ జులై 13 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా డీఎంహెచ్ డాక్టర్ ఈబీ దేవి బదిలీ అయ్యారు. ఈమెను కడపలోని 300 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సీఎస్ ఆర్ఎంఓగా బదిలీ చేస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం డీఎంహెచ్ఐగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని అల్లూర్ సీహెచ్సీలో వైద్యులుగా పని చేస్తున్న డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. అదేవిధంగా అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి సీఎస్ ఆర్ఎంఓగా తిరుపతి జిల్లా తడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పని చేస్తున్న డాక్టర్ ఓ. శ్రీనివాసరెడ్డిని నియమించారు. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# పెన్నా ఆదాని సిమెంట్ పరిశ్రమను మూసివేయొద్దు

- కార్మికుల ఉద్యోగాలు, హక్కులను కాపాడాలి - ప్రభుత్వం, కార్మిక శాఖ, సెంట్రల్ లేబర్ కమిషనర్ తక్షణమే జోక్యం చేసుకోవాలి - సిఐటియు



సూపర్‌వైజర్లు, కార్మికులతో చర్చలు జరుపుతున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, జూలై 13 ప్రభాతవార్త** తాడిపత్రి మండలం తలారిచెరువు గ్రామంలోని పెన్నా ఆదాని సిమెంట్ పరిశ్రమ గత మూడు నెలలుగా ఉత్పత్తి నిలిచిపోవడంతో కార్మికులు, భూములు కోల్పోయిన రైతు కుటుంబాలు, స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో సోమవారం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు పరిశ్రమ ప్రధాన గేటు వద్ద ఆందోళన నిర్వహించి, అనంతరం పరిశ్రమ జనరల్ మేనేజర్‌ను కలిసి పరిశ్రమ భవిష్యత్తుపై స్పష్టమైన వివరణ కోరారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ పరిశ్రమ నష్టాల్లో ఉన్నందున యాజమాన్యం పరిశ్రమను మూసివేయాలని నిర్ణయించినట్లు, రెగ్యులర్ ఉద్యోగులను ఇతర యూనిట్లకు బదిలీ చేస్తున్నట్లు, కాంట్రాక్ట్ మరియు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఆగస్టు 21లోపు విధుల నుంచి తప్పుకోవాలని నోటీసులు ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం పరిశ్రమ క్లోజర్ ప్రక్రియ ఆగస్టు 25వ తేదీ నాటికి పూర్తవుతుందని, చట్ట ప్రకారం కార్మికులకు రావాల్సిన అన్ని ప్రయోజనాలను అందజేస్తామని జనరల్ మేనేజర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు కార్మికుల సమస్యలను వివరిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం అందచేశారు. అనంతరం సిఐటియు రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ పరిశ్రమను ఏకపక్షంగా మూసివేయడం వల్ల వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ స్థాపన కోసం వందల ఎకరాల భూములను రైతులు కోల్పోయారని, ఆ భూములు ఇచ్చిన కుటుంబాల సభ్యులు, స్థానిక యువత, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు ఈ పరిశ్రమపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. పరిశ్రమను మూసివేయడం లేదా లాకౌట్ ప్రకటించడం వంటి చర్యలు తీసుకునే ముందు అమల్లో ఉన్న కార్మిక చట్టాలను పూర్తిగా పాటించడం యాజమాన్యం బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి కార్మికుడికి చట్టబద్ధమైన వ్యక్తిగత నోటీసు ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల ప్రకారం రావాల్సిన వేతన బకాయిలు (అరియర్స్), గ్రాట్యుటీ, ఈపీఎఫ్, ఈఎస్ఐ, సెలవుల నగదీకరణ, నోటీసు పే, చట్టప్రకారం వర్తించే పరిహారం మరియు ఇతర సేవా ప్రయోజనాలను పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఆర్.వి. నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, తాడిపత్రి పట్టణ అధ్యక్షులు ఉమాగౌడ్, పట్టణ కోశాధికారి హనుమంతరెడ్డి, నాయకులు మల్లికార్జున, రామాంజనేయులు, పెద్ద సంఖ్యలో కార్మికులు, భూములు కోల్పోయిన రైతు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు. ఆందోళన సందర్భంగా తాడిపత్రి రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి, టౌన్ సిఐ ఆరోహణరావు, ఎస్ఐ గౌస్‌లు పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

# వీధి వ్యాపారులపై దాడులు ఆపాలి

- సీఐటీయూ అనంతపురం జిల్లా కమిటీ నేతలు

**అనంతపురం, జూలై 13 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సమీపంలో గత అనేక సంవత్సరాలుగా రోడ్డుకు ఇరువైపులా పండ్లు, కూరగాయలు, టిఫిన్ సెంటర్లు, చిరు ఆహార వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న వీధి వ్యాపారులపై మున్సిపల్, పోలీసు అధికారులు సంయుక్తంగా దాడులు చేసి వారి వ్యాపార సామాగ్రి, పండ్లు, కూరగాయలు, ఆహార పదార్థాలను రోడ్డుపై పడేయడం, ధ్వంసం చేయడం అమానవీయమైన, చట్ట విరుద్ధమైన చర్య అని సీఐటీయూ అనంతపురం జిల్లా అధ్యక్షుడు ఆర్వీ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. వీధి వ్యాపారుల (జీవనోపాధి రక్షణ వీధివ్యాపారనియంత్రణ) చట్టం-2014 ప్రకారం వీధి వ్యాపారులకు జీవనోపాధిపై చట్టబద్ధమైన రక్షణ ఉందని, టౌన్ వెండింగ్ కమిటీ సిఫార్సులు, సర్వే, నోటీసులు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వంటి చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేయకుండా వారిని బలవంతంగా తొలగించడం, వ్యాపార సామాగ్రిని ధ్వంసం చేయడం చట్టాన్ని ఉల్లంఘించినట్లేనని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా ఎమ్మెల్యే తక్షణమే జోక్యం చేసుకొని వీధి వ్యాపారుల హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే వీధి వ్యాపారులను సమీకరించి సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సిఐటియు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఆర్వీ నాయుడు, ఎస్. నాగేంద్ర కుమార్ హెచ్చరించారు.



దాడిని చూపుతున్న వ్యాపారస్తులు

# కరువు నేలలో ఉద్యమాల జ్యోతి గుత్తి రామకృష్ణకు ఘన నివాళులు



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం, జులై 13 ప్రభాతవార్త బ్యూరో** సాహితీ స్రవంతి, తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 111వ జయంతి సందర్భంగా ఘన నివాళి అనంతపురం వంటి కరువు జిల్లా ప్రజల సంక్షేమమే జీవిత లక్ష్యంగా చేసుకుని, కమ్యూనిస్టు ఉద్యమ సహచరులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన ప్రజానాయకుడు గుత్తి రామకృష్ణ సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. సాహితీ స్రవంతి, తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో సోమవారం నాడు ఆయన 111వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు టీవీ రెడ్డి, సాహితీ స్రవంతి జిల్లా కమిటీ సభ్యులు రవిచంద్ర అధ్యక్షతన ప్రజా సంఘాల నాయకులు, వామపక్ష కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, మానవతా వేత్త తరిమెల అమర్నాథ్ రెడ్డి, విశాలాంధ్ర ఈరన్న, సాహితీవేత్తలు జెట్టి జయరాం, సీనియర్ పాత్రికేయులు ఆజాద్, సిపిఐ నాయకులు కామ్రేడ్ జాఫర్, అనంతపురము మాసపత్రిక సంపాదకులు తోట నాగరాజు పలువురు ప్రముఖ వ్యక్తులు మాట్లాడుతూ..గుత్తి రామకృష్ణ ప్రజల కష్టసుఖాలను తనవిగా భావిస్తూ, కరువు, తాగునీటి కొరత, రైతుల సమస్యలు, వ్యవసాయ సంక్షోభం, కార్మికులు, పేదల హక్కుల కోసం జీవితాంతం ఉద్యమ బాటలో నడిచారు. ఈ కార్యక్రమంలో గుత్తి రామకృష్ణ కుటుంబ సభ్యులు ఆనంద వర్ధన్, ప్రభావతి, లత, పాత్రికేయులు అనిల్ రెడ్డి, ఫోకస్ అనంత మల్లికార్జున, డేవిడ్, కెయల్ఎన్ ప్రసాద్ రామాంజనేయులు, భాస్కర్, శ్రీనివాసులు, అనంత కవులు రియాజుద్దీన్ గుడిపాటి సూర్యం, డాక్టర్.అంకె రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చర్చలు నిర్వహించడం శుభ పరిణామం

- కూటమి ప్రభుత్వంపై నమ్మకం ఉంది. - ఏపీ జెఏసీ అమరావతి జిల్లా కమిటి

**అనంతపురం, జులై 13, ప్రభాతవార్త** గత రెండు సంవత్సరాలుగా ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఏపీ జెఏసీ అమరావతి రాష్ట్ర కమిటి తీవ్ర ఆందోళనకు గురై ఆందోళనలను ఉధృతం చేయడానికి సన్నాహాలు చేపట్టడంతో కూటమి ప్రభుత్వం స్పందించి చర్చలు జరపడం శుభపరిణామమని జిల్లా కమిటి పేర్కొంది. సోమవారం స్థానిక కృష్ణకళామందిర్‌లో ఉన్న రెవిన్యూ భవన్‌లో జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ నెల 10,11 తేదీలలో మంత్రుల కమిటీతో చర్చలు నిర్వహించడాన్ని ఉద్యోగ వర్గం స్వాగతిస్తోందన్నారు. చర్చలు ఫలప్రదం అవుతాయని ఆశిస్తు భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటి చైర్మన్ దివాకర్‌రావ్, అసోసియేట్ చైర్మన్ మల్లరాయుడు, 4వ తరగతి ఉద్యోగల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి తోట చెన్నప్ప, కోశాధికారి సంతోష్‌గౌడ్, మహిళావిభాగం చైర్‌పర్సన్ సురేఖరావ్, ప్రధాన కార్యదర్శి నాగవేణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటశివప్రసాద్, నగర యూనిట్ చైర్మన్ పునీత్‌బాబు, ప్రధాన కార్యదర్శి టి.ఎస్.ఏ.ఖాన్, మహిళా విభాగం ట్రెజరర్ నీరజ, నాయకులు నాగభూషణం,నారాయణస్వామి, అనురాధ,ప్రసన్నలక్ష్మి, రాజీ తదితరులు పాల్గొన్నారు.




విలేకరుల సమావేశంలో ఏపీ జెఏసీ అమరావతి జిల్లా కమిటి నాయకులు